# వరంగల్ వాయిస్

www.warangalvoice.net
Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 89 | సోమవారం | 02 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




## చాంబర్ వజ్రోత్సవాలు అదుర్స్

పండుగలా వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్లాటినం జూబ్లీ వేడుకలు

ఉమ్మడి జిల్లానుంచి తరలి వచ్చిన రైతులు, వ్యాపారులు

8లో..



# బీజేపీ తాయిలాలు

- ఇతర పార్టీల మాదిరిగానే వరాల జల్లులు
- పదేళ్లుగా నానుతున్న పసుపు బోర్డుకు ఒకే
- రూ.900 కోట్లతో గిరిజన వర్సిటీకి పచ్చజెండా
- విభజన హామీలపై స్పందన కరువు






వివరాలు 2లో..

ఇతర పార్టీల మాదిరిగానే భారతీయ జనతా పార్టీ రూపాంతరం చెందుతోంది. ఎన్నికల ముందు వరాలు కురిపించే పార్టీగా రుజువు చేసుకుంటోంది. గతంలో ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మాదిరిగానే తెలంగాణలో కూడా ప్రధాని మోడీ ఎన్నికల వరాలు గుప్పించారు. నిజానికి ప్రజల సమస్యలు తెలుసుకుని..వాటిని ముందే పరిష్కరించి ఉంటే బీజేపీ ప్రతిష్ట పెరిగేది. ప్రజల్లో ఆదరణ కూడా దక్కేది. తెలంగాణకు సంబంధించిన పలు సమస్యల విషయంలో దాటవేస్తూ వచ్చిన కేంద్రం ఎన్నికలకు ముందు వరాలు ప్రకటించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాత చింతకాయ పచ్చడి మాదిరిగా పసుపు బోర్డు, గిరిజన వర్సిటీ ఏర్పాటు చేస్తామంటూ ప్రధాని ప్రకటించడాన్ని అధికార బీఆర్ ఎస్ పార్టీతోపాటు ప్రతిపక్షాలు సైతం తప్పుబడుతున్నాయి. దీనిని కేవలం ఎన్నికల స్టంట్ గానే భావిస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్



## నందీశ్వరుడిపై సిద్ధేశ్వరుడు

భాద్రపద మాసం సోమవారం సందర్భంగా హనుమకొండలోని సిద్దేశ్వర స్వామి దేవాలయంలోని స్వామివారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నందీశ్వరుడిపై ఉన్న సిద్దేశ్వరుడిని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.
**- వరంగల్ వాయిస్, హనుమకొండ**



8లో

## గాంధీ వారసులుగా గర్వపడాలి

ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మేయర్ గుండు సుధారాణి



2లో

## నో చాన్స్..!

డోర్నకల్‌లో కొత్తవారు గెలిచిన చరిత్ర లేదు

ఈసారి అధిక మెజార్టీతో అత్యున్నత పదవి

ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాట్ కామెంట్స్